విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 01, సెప్టెంబరు -2025 4 పేజీలు

జాతీయ క్రీడా దినోత్సవం.. ప్రతిభా అవార్డులు

విశాలాంధ్ర-కావలి : డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ క్రీడా పురస్కరించుకొని కీర్తిశేషులు దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు పురస్కరించుకొని ప్రతి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ అవార్డులు అందచేస్తామని . అని కళాశాల సెక్రెటరీ, డాక్టర్ దామిశెట్టి.బాల సురేష్ బాబు గారు కళాశాల కరస్పాండెంట్ దాంశెట్టి సుధీర్ నాయుడు తెలియజేశారు 3 వ త్రీ ఏ సైడ్ వాలీబాల్ రాష్ట్రస్థాయి పోటీలు డిబిఎస్ ఇంజనీర్ కళాశాలలో జరిగాయి. ఈ పోటీలలో కర్నూలు, చిత్తూరు,

2 లో

మా ప్రభుత్వం రైతు పక్షపాతి

సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

విశాలాంధ్ర-తోటపల్లి గూడూరు : మా ప్రభుత్వం రైతు పక్షపాతి అని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ పేర్కొన్నారు. తోటపల్లి గూడూరు మండలంలోని కోడూరు చెరువుని ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం 4700 ఎకరాలు చెరువు ఆయకట్టు ఉంటే, లోతట్టు ప్రాంతంలో సన్న కారు రైతులు 1500 ఎకరాలు పండించుకునే వారని తెలిపారు .గత ప్రభుత్వం కక్షపూరితంగా పేద రైతుల పొట్టపొడుతూ ఐదు సంవత్సరాలు పండించుకోనీయకుండా నీళ్లు నిలువ పెట్టారని తెలిపారు. దీనివల్ల రైతు ఆదాయం ఎకరాకు 30 వేలు అనుకుంటే సుమారు వెయ్యి మంది రైతుల పొట్ట కొట్టారని తెలిపారు .మా ప్రభుత్వం పేద రైతుల పచ్చపాతి ప్రభుత్వమని తెలిపారు. ప్రస్తుతం లోతట్టు ప్రాంతంలోని పంట పండుతున్న పైరిను పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, బొమ్మి సురేంద్ర, వరిగొండ నాయకులు చిన్నబాబు రెడ్డి, మాజీ నీటి సంఘం అధ్యక్షులు వీరబోయిన గంగాధర్, తమ్మిరెడ్డి వెంకటేశ్వర్లు ,మత్స్యకార నేతలు ఆవుల మునిరత్నం ,దొరబాబు, మన్యం జితేంద్ర గౌడ్, మండల అధ్యక్షులు కొనతం రఘుబాబు ,చింత సీతారామయ్య, బైనబోయిన శ్రీనివాసులు ,తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

లౌకికతత్వాన్నిప్రజాస్వామ్యాన్నికాపాడుకుందాం- మాజీ ఎమ్మెల్సీ విఠపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం లో పొందుపరచిన లౌకికతత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్నదని,దేశాన్ని నియంతృత్వం వైపు నడిపిస్తున్నదని, లౌకిక తత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు అందరం ఐక్యంగా కృషి చేయాలని మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. ఆదివారం నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరిగిన లౌకిక ప్రజాతంత్ర వేదిక ఏర్పాటు సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగానికి మూల స్తంభాలుగాఉన్నసెక్యులరిజాన్ని,ప్రజాస్వామ్యాన్ని రక్షించుకునేందుకురాజకీయాలకు అతీతంగా అన్ని సంస్థలు ప్రజా సంఘాలు మేధావులు ఐక్యం కావాలని పేర్కొన్నారు.కులాలు మతాలు , ప్రాంతాలకు అతీతంగా ప్రజలందరూ ఐక్యంగాపోరాడి స్వాతంత్రాన్ని సంపాదించుకోవడం జరిగిందని, స్వాతంత్రోద్యమ వారసత్వాన్ని బిజెపి కాలరాస్తున్నదని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తిలోదకాలిచ్చి మనువాద రాజ్యాంగాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నదని, ప్రజలందరూ ఐక్యంగా రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.డాక్టర్ రామచంద్ర రెడ్డి ప్రజా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ బి రాజేశ్వరరావుసభకు అధ్యక్షత వహించారుసిపిఐ జిల్లా కార్యదర్శిఅరిగెలసాయి,సిపిఐఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె రాంబాబు తమ సంఘీభావాన్ని ప్రకటించారు విశ్రాంత తాసిల్దార్ చొప్ప రవీంద్రబాబు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు కే పరంధామయ్య,చలనంసామాజిక సంస్థ కార్యదర్శిశ్రీ చింతల జాషువా ,రిటైర్డ్ పంచాయతీరాజ్ ఉద్యోగి ఎం కృష్ణారావు, సంఘమిత్ర స్కూల్ కరస్పాండెంట్ కే రవీంద్రారెడ్డి, ఐలు జిల్లా అధ్యక్షులు ఎస్ అంకయ్య , చైతన్య జ్యోతి వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి విరగనబోయిన శ్రీనివాసరావు వివిధ ప్రజాసంఘాలనాయకులు ఎం మోహన్ రావు, శంకర కిషోర్,ఎల్లంకి వెంకటేశ్వర్లు, ఆలూరు తిరుపాలు,మాదాల వెంకటకృష్ణ,రిటైర్డ్ కార్మిక శాఖ అధికారి డాక్టర్ రాచపాలెం రఘు,ఏఐటీయూసిజిల్లా అధ్యక్షులు జిలాని ఖాన్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు లీలామోహన్, నాగేంద్ర, ఏపీ పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శిఖరం నరహరి, మాజీ డిప్యూటీ మేయర్ మాదాల వెంకటేశ్వర్లు, ఏసీ సుబ్బారెడ్డి మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్ డాక్టర్ కాలేషా, డాక్టర్ మాదాల వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.అనంతరంవిఠపుబాలసుబ్రమణ్యం కన్వీనర్ లౌకిక ప్రజా స్వామ్య వేదిక తాత్కాలిక కన్వీనింగ్ కమిటీ ఏర్పడింది.

సూపర్ సిక్స్ హామీల అమలు హిట్..మంత్రి నారాయణ ఆధ్వర్యంలో మహిళల ర్యాలీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను పట్టాలెక్కించి అమలు చేసినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చెప్పారు. నెల్లూరు నగరంలో స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం విజయవంతమైన సందర్భంగా మంత్రి నారాయణ ఆధ్వర్యంలో మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి మొదలైన ఈ ర్యాలీ పప్పుల వీధి వరకు సాగింది. దారి పొడవునా మహిళలు నినాదాలతో హోరెత్తించారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటూ ప్రభుత్వానికి మద్దతుగా మహిళలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నెల్లూరులో జరిగిన ఈ కార్యక్రమం ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న అభిమానానికి నిదర్శనం అని అన్నారు. 2014-2019 మధ్య కాలంలో నెల్లూరు నగర అభివృద్ధి కోసం తాను చేపట్టిన కార్యక్రమాలను ఆయన వివరించారు. 2014-19 నుంచి రూ.960 కోట్లుఖర్చు పెట్టి అండర్ గ్రౌండ్డ్రైనేజీ,మంచినీటి సరఫరా పైప్ లైన్ల నిర్మాణం చేపట్టామని, దాదాపు 90శాతం పనులు పూర్తి చేశామని అన్నారు. మిగిలిన 10శాతం పనులు పూర్తి చేయకుండా గత ప్రభుత్వం కాలయాపన చేసిందని అన్నారు. తిరిగి తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మిగిలిన నిధుల్ని విడుదల చేయించామని చెప్పారు. రూ.165 కోట్లు విడుదల చేయించి నెల్లూరుని సుందరంగా మార్చేస్తున్నట్టు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన మాట కోసమే సూపర్ సిక్స్ పథకాలను ఇంత త్వరగా అమలులోకి తెచ్చామనిమంత్రి నారాయణ చెప్పారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతోతమచిత్తశుద్ధిని నిరూపించుకున్నా మని,స్త్రీ శక్తి ర్యాలీలో పాల్గొన్న మహిళలకు మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్‌ను కలిసిన జిల్లా బ్రాహ్మణ సంఘం నేతలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా బ్రాహ్మణ సేవా సంఘాల సమితి నాయకులు ఆదివారంవిజయవాడ లో ఆంధ్ర రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్‌ని మర్యాద పూర్వ కముగా కలిశారు. వారితో మాట్లాడుతూ బ్రాహ్మణ సమస్యల గురించి చర్చించడం జరిగింది అయినది. గరుడ స్కీమును పునరుదించుట గురించిపెన్షన్లు తీసేసిన వాటిని పునరుద్ధరించుట గురించి చర్చించారు.దీనిపై చైర్మన్ రాంప్రసాద్ స్పందిస్తూఎటువంటి సమస్యలు ఉన్నవాటిని తన దృష్టికి తీసుకొచ్చిన తాను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి వాటిని సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని మీరం దరూ కూటమి ప్రభుత్వానికి పూర్తి సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుడ్లదొన వాసుదేవరావు దద్దుకూరు రమేష్, కోశాధికారి రామా యణం మణి కుమార్, అర్చక సమైక్య ప్రధాన కార్యదర్శి, ఉదయగిరి శేషాచా ర్యులు తదితరులతో పలువురు నాయ కులు పాల్గొని ఆయనకు అభినందనలు తెలియ జేశారు. అలాగే జిల్లాలోని బ్రాహ్మ ణులకు పెన్షన్లను ఇతర సమస్యలు ఉన్న జిల్లా నేతల దృష్టికి తీసుకుని వచ్చినవారికి తెలియజేసి వచ్చుటకు ప్రయత్నం చేస్తామని అన్నారు.

జాతీయ క్రీడ దినోత్సవం.. ప్రతిభా అవార్డులు

(మొదటి పేజీ తరువాయి)

నంద్యాల, ప్రకాశం, కాకినాడ, వెస్ట్ గోదావరి, అనంతపూర్, సత్య సాయి తిరుపతి, బాపట్లఈ జిల్లాలో నుండి పోటీల్లో పాల్గొన్నారు. ఈ జిల్లాల నుండి మొత్తం120 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో అండర్ 17 గర్ల్స్ లో అనంతపూర్ ఫస్ట్ ప్లేస్ ప్రకాశం సెకండ్ ప్లేస్, నెల్లూరు తాడ్ ప్లేస్ గెలుపొందారు. అదే క్రమంలోఅండర్17 బాయ్స్ లో ఫస్ట్ ప్లేస్ ప్రకాశం, సెకండ్ ప్లేస్ నెల్లూరు, తాడు ప్లేస్ అనంతపూర్ బాలికల బాలురులో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులు. ఇక్కడ గెలుపొందిన వారు మహారాష్ట్ర షోలాపూర్ లో పాల్గొంటారు. డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్రస్థాయి శ్రీ ఏ సైడ్ వాలీబాల్ పోటీలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ బాల సురేష్ బాబు , కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీవీ రావు , ఆర్గనైజింగ్ సెక్రెటరీ దామోదర్ రెడ్డి , డి బి ఎస్ ఇంజనీర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ దాసరి శివసాగర్ కుమార్ , ఇతర జిల్లాల నుండి సెక్రెటరీ నరసింహామూర్తి, అశోక్, సంజయ్, ప్రసన్న కుమార్, విద్యార్థిని విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

రాపూరు ఫారెస్ట్ రేంజ్ ఇన్చార్జి అధికారిగా సోమ వరపు మాల్యాద్రి

విశాలాంధ్ర -రాపూరు:రాపూరు ఫారెస్ట్ రేంజ్ ఇన్చార్జి అధికారిగా సోమవరపు మాల్యాద్రి సోమవారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఇప్పటివరకు బాధ్యతలు నిర్వహించిన రవీంద్ర నాథ్ ఆగస్టు 31 వతేది పదవి విరమణ చేశారు. దీంతో ఇన్చార్జి గా సోమవారం రేంజర్ ఇన్చార్జ్ బాధ్యతలను సోమ వరపు మాల్యాద్రి చేపట్టనున్నారు.

దైవభక్తి దేశభక్తి సమ్మేళనమే గణేష్ ఉత్సవాలు

మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:నెల్లూరు నగరంలో వినాయక చవితి ఉత్సవాల సమరోహంగా జరిగే నిమజ్జోత్సవాలకు భారత 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా లోని స్వర్ణ లింగేశ్వర స్వామి దర్శించుకున్నారు తదుపరి గణేష్ ఘాట్ చిహ్నంగా గణేశుని విగ్రహాన్ని పూజలు చేసి ఆవిష్కరించారు మహిళల పూజలు కోలాటాలు కేరళ సాంస్కృతిక సింగారి మేళం భజంత్రీలు మధ్య నెల్లూరు చెరువులో గంగా హారతి నిర్వహించారు తదుపరి తాత్కాలిక గణనాథ నిమజ్జనం ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తి దైవభక్తి సమ్మేళనంగా బాలగంగాధర్ తిలక్ సామూహిక గణేష్ ఉత్సవాలను ప్రారంభించారని ఆయన ఆశయాలను అందరూ అనుసరించాలన్నారు .ఈ కార్యక్రమంలో రూరల్ శాసనసభ్యులు కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి సర్వేపల్లి శాసనసభ సభ్యులు చంద్రమోహన్ రెడ్డి నూడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, ఆర్టిసి రీజినల్ చైర్మన్ సురేష్ రెడ్డి,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి సురేంద్ర రెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షుడు సిహా రెడ్డి వంశీధర్ రెడ్డి విక్రమార్క సంస్థ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు భయ్యా వాసు, విక్రమ సింహ పురి గణేష్ ఉత్సవ సమితి గౌరవాధ్యక్షులు నాగేశ్వరరావు, అధ్యక్షులు శ్రీకాంత్, కార్యదర్శులు భాస్కర్ రెడ్డి, ఈశ్వరయ్య, హర్షవర్ధన్, ఏ వి ఆర్ మోహన్ రావు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. తదుపరి సంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల కోసం మహోద్యమం

విశాలాంధ్ర-మదనపల్లె: సరళీకరణ, ప్రైవేటీకరణ వల్ల 90 శాతం ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రైవేట్ రంగంలోకి వెళ్ళిపోయిన నేపథ్యంలో, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం మరో స్వాతంత్ర పోరాటంలా మహోద్యమం చేపట్టనున్నట్లు, విదుదలై చిరుతైగల్ కట్చి (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీటీయం శివప్రసాద్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో "ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల" ఆవశ్యకతపై, అవగాహన – ఉద్యమ కార్యాచరణ అన్న అంశంపై, వీసీకే పార్టీ – భారతీయ అంబేద్కర్ సేన (బాస్) సంయుక్తంగా సమావేశం నిర్వహించాయి. బాస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల మోహన్ అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి వీటీయం శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుట్రలతో మౌర్య సామ్రాజ్యాన్ని కూల్చి, పాలకులుగా అవతరించిన బ్రాహ్మణులు, మనుస్మృతి పేరుతో అమలు చేసిన పూర్వ రాజ్యాంగం దేశ జనాభాలో తొంబై శాతానికి పైగా ఉన్న మూల భారతీయుల్ని సూద్ర వర్ణమన్నారు.

సాహిత్య విమర్శ సాహిత్య ప్రయోజనానికే

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సేవా సాహితీ సంస్థ పక్షాన టౌన్ హాల్లో జరుగుతున్న మూడవరోజు ఆదివారం, ఉదయం మొదటి సదస్సు 'తెలుగుసాహిత్య విమర్శపై చర్చ జరిగింది . సభాధ్యక్షులు , ప్రముఖకవి కొండ్రెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని 29 నుండి జరుగుతున్న ఈ సమావేశాలు ఒక్కోరోజు ఒక్కో సాహితీ ప్రక్రియపై ప్రముఖ ఉపన్యాసాలు జరుగుతున్నాయని, సాహిత్య విమర్శ సాహిత్య ప్రయోజనాన్ని, రచనలోతుల్ని విశదీకరిస్తుందని అన్నారు. ప్రసిద్ధ విమర్శకులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విమర్శ రాయడం చాలా కష్టమైన బాధ్యత అని, కొడవటిగంటి కుటుంబరావు, సర్దేశాయి తిరుమలరావు వంటి వారు విమర్శలోని లోతుల్ని విశదీకరించారని తెలిపారు. కట్టమంచి వారు ఆధునిక విమర్శకు మార్గదర్శకులైనా, వారికి ఇష్టమైన రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ ఏకీభవించలేదని, నెల్లూరు ప్రాంతానికి చెందిన దువ్వూరి రామిరెడ్డి విమర్శ , వఠాభి విమర్శకు వైరుధ్యాలు ఉన్నాయని, కాబట్టి విమర్శ ఎప్పుడూ నిక్కచ్చిగా ఉండాలనేదానికి నిదర్శనమన్నారు. కీలకోపన్యాసకులు ఆచార్య మేడిపల్లి రవికుమార్ మాట్లాడుతూ విప్పి చెప్పేది విమర్శ అనే మాటను సరిచేసుకోవాల్సిన సందర్భం వచ్చిందని అన్నారు . నేటి విమర్శపై , పరిశోధనలపై అప్రకటిత ఆంక్షలను గుర్తుచేశారు. గద్దర్ సాహిత్యంపై పరిశోధన చేయకూడదని ఒక విశ్వవిద్యాలయంలో పోలీసులు వచ్చి చెప్పివెళ్లారని గుర్తుచేశారు. ఈ రోజు సాహిత్య పత్రికల్లో విమర్శ వ్యాసాలు రాయాలంటే నియమనిబంధనలతో కూడిన జాబితా ఉంటుందని గుర్తుచేశారు. నేటి విమర్శ ఆకాశానికి ఎత్తడం, అధోపాతాళానికి తొక్కే విధాలుగా సాగుతుందని, విమర్శ రచయిత కష్టాన్ని సరిగ్గా అంచనా వేయాలని కోరారు. ఏ కోణంలో విమర్శ చేసినా సమదృష్టిని విస్మరించరాదని తెలిపారు. ఆచార్య పి. సి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేటి విమర్శ ఏ కోణంలో సాగుతుందో విశదీకరించారు. ఆధునిక విమర్శపైన సాగుతున్న పరోక్ష ఆంక్షలను గుర్తుచేశారు. నేడు లోతైన విమర్శ 60 ఏళ్ల పైబడిన వారే వారే చేస్తున్నారని, యువత మెచ్చుకోలు విమర్శకు పరిమితమైందని , ప్రవచన కర్తలే సాహిత్య విమర్శకులైనారని, నేటి సినిమా, టివి లలో వచ్చే సన్నివేశాలపై విమర్శ రావాలని కోరారు. ఆచార్య సి హెచ్ . సుశీలమ్మ మాట్లాడుతూ సాహిత్యాన్ని మొత్తం చదవేశామనడం ఈ రోజు అలవాటుగా మారిందని, పుస్తకం చదివాక దాని రచయితతో మాట్లాడాలనిపించాలని, వర్ధాన్ని ప్రోత్సహించడం కోసం విమర్శ ఉండకూడదని తెలిపారు. విమర్శలో ఖచ్చితత్వం ఉండాలని , ఇటీవల పరస్పర సహకారంతో విమర్శ సాగుతుందన్నారు. మంచి విమర్శకు అవార్డులు ఇచ్చే సాంప్రదాయం తక్కువగా వుందని , దాన్ని అధిగమించాలని కోరారు. ఉన్నం జ్యోతి వాసు మాట్లాడుతూ ప్రాచీన సాహిత్యంలో పాల్కురికి సోమనాథుడు తొలి సామాజిక కవి అవి అన్నారు. ప్రాచీన సాహిత్య విమర్శలో మొదట ఛందో వ్యాకరణ అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారని, ఆధునిక కాలంలో సమాజిక సాహిత్య విమర్శ వికసించిందని తెలిపారు. ఆధునిక సాహిత్య విమర్శకు ఆలంకారిక సాహిత్య గ్రంథాల సాయం అవసరం లేదని అన్నారు. మనుచరిత్రలోని పదప్రయోగాల ప్రత్యేకతను విశదీకరించారు.శ్రీరామకవచం సాగర్ పోస్ట్ మోడర్నిజం గురించి మాట్లాడుతూ ఇది ఒక సిద్ధాంతం కాదని, ఒక ధోరణి అని అన్నారు. కవిత్వాన్ని సిద్ధాంత దృష్టితో పరిశీలిస్తే వాస్తవికమైన అంశాలు తెలుస్తాయని అన్నారు. డా? శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ కవిత్వాన్ని చక్కగా విమర్శకుడు అంచనా వేయగలడని, 'వస్తువు కింద పడి మనిషి మరణిస్తున్నాడు' , 'వాడు అల్లరి నిలవాలి సముద్రాన్ని లాగేందుకు ప్రయత్నిస్తున్నాడు' వంటి కవితా వాక్యాల్లోని లోతును విమర్శనాదృష్టితో సమీక్షించారు. డా?కవితశ్రీ మాట్లాడుతూ సాహిత్య పునర్మూల్యాంకనం నిరంతరం అవసరమన్నారు. మన సాహిత్యాన్ని చారిత్రక, సాంస్కృతిక కోణాల్లో పరిశీలించాలని అన్నారు. ద్రావిడ జాతి లక్షణాలను , వారి జీవన విధానాన్ని తెలియజేశారు.ఈ సభలో కొండ్రెడ్డి వేంకటేశ్వర రెడ్డి రచించినసేవ తెలుగు భాషా సాహితీ సంస్థ అధ్యక్షుడు కంచర్ల సుబ్బానాయుడు ప్రముఖ సాహితీ వేత్తలకు సేవ గౌరవ పురస్కారం అందించారు. ఆచార్య కొలకలూరి ఇనాక్, నాగసూరి వేణుగోపాల్, గారపాటి ఉమా మహేశ్వరరావు, డా. నాళేశ్వరం శంకరం, చలం చర్ల భాష్కర రెడ్డి, కుసుమ కుమారి, డా. కొణిదెల శోభ, డా. కె. కరుణశ్రీ, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు .

వైసీపీ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విలువలతో కూడిన రాజకీయం చేస్తూ, ప్రజల కోసం పనిచేస్తున్న నాయకుడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున పేర్కొన్నారు.నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఊటుకూరు నాగార్జున మీడియాతో మాట్లాడుతూ కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి అలియాస్ కత్తుల కొండయ్య మా నాయకులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు ప్రతాప్ కుమార్ రెడ్డి, గురించి అనుచిత వ్యాఖ్యలు చేశాడు.– కావ్య కృష్ణారెడ్డి అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలో అనేక అక్రమాలు దుర్మార్గాలు దౌర్జన్యాలతో పాటు చీకటి సామ్రాజ్యాన్ని స్థాపించాడు.– రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు కావ్య కృష్ణారెడ్డి చేసే దుర్మార్గాలను ప్రజలకు సోషల్ మీడియా ద్వారా బయటపెట్టేందుకు ప్రయత్నించారు.– రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మీద తప్పుడు కేసులు బనాయించి హత్యాయత్నం కేసు నిసిగ్గుగా నమోదు చేయించాడు.– హైదరాబాద్ నగరాల్లో పరిమితమైనటువంటి మనీ స్కీమ్ అనే స్కాం ని నెల్లూరుకు తీసుకుని వచ్చి కావలి ప్రజల జీవితాలను సర్వనాశనం చేసిన వ్యక్తి కావ్య కృష్ణారెడ్డి.– మనీ స్కాంలో ఇరుక్కొని నష్టపోయిన బాధితుల కోసం వారి సమస్యను పరిష్కరించేందుకు కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశారు.టోల్ ఫ్రీ ఏర్పాటు చేసిన 24 గంటల్లోనే 50 మంది పైచిలుకు బాధితులు కాలు మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి మొరపెట్టుకున్న పరిస్థితి.– మనీ స్కాంలో తన పాత్ర బయటపడుతుందని రామిరెడ్డిపై హత్యాయత్నం కేసు నమోదు చేయించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న వ్యక్తి కావ్య కృష్ణా రెడ్డి.– కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న దుర్మార్గాలను చూసి కావలి ప్రజలు చీదరించుకుంటున్నారు.– గొర్రెల ఫామ్ ఏర్పాటు చేసి కోట్లు దండుకొని ప్రజలు నట్టేట ముంచిన నీచాతి నీచమైన రాజకీయ నాయకుడు కావ్య కృష్ణారెడ్డి– కావ్య కృష్ణారెడ్డి ఛాలెంజ్ ను స్వీకరించి అన్నవరం వస్తామని ప్రకటిస్తే, భయపడి తన తప్పులు ఎక్కడ ప్రజలకు తెలిసిపోతాయని అధికారం అడ్డుపెట్టుకొని పోలీసులను పంపి మా నాయకులను హౌస్ అరెస్ట్ చేయించాడు.– కామర్స్ గా ఉద్యోగ జీవితం మొదలుపెట్టి, ఉద్యోగం సక్రమంగా చేయక, తరిమేస్తే బయటకు వచ్చి, ఈరోజు ఈవియం లతో ఎమ్మెల్యేగా గెలిచిన నీకు మా నాయకుల గురించి మాట్లాడే స్థాయి ఉందా!– కావ్య కృష్ణారెడ్డి క్వారిలో అక్రమాలు దౌర్జన్యాలతో పాటు అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని అనుమానాలు వస్తున్నాయి.– తన బాగోతం బయటపడుతుందని భయపడి, అధికారాన్ని అడ్డుపెట్టుకొని మా నాయకులను అడ్డుకుంటున్నాడు.– కావ్య కృష్ణారెడ్డి స్టేట్మెంట్లు చూస్తుంటే, అధికారంలో మేము ఉన్నామా! లేక వాళ్ళు ఉన్నారో! అర్థం కావడం లేదు.రాష్ట్ర రాజకీయాలలో, సర్వేపల్లి ప్రజల మన్ననలు పొందిన నాయకుడు మా కాకాణి గోవర్ధన్ రెడ్డి అని కొనియాడారు.

రాపూరులో గణేషుని నిమజ్జన సంబరాలు

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీ లోని రాపూరు లో గణేష్ ఉత్సవాలలో రాపూరు లోని శివాలయంలో ఏర్పాటు చేసిన గణేషుని ఉత్సవాలలో 5వ రోజు ఆదివారం నిమజ్జన సంబరాలలోస్వామి వారి లడ్డు ప్రసాదం వెలం పాటలో రాపూరు స్థానికులు దామిశెట్టి కీర్తి శేషులు సురేష్ (మినుములు) కుమారుడు సాయి విఘ్నేష్ 72 వేలకు లడ్డు ప్రసాదం దక్కించు కోన్నారు. రాపూరు లోని అరుంధతీ వాడలో ఏర్పాటు చెసిన గణేషుని ఉత్సవాలలో 5 వ రోజు ఆదివారం నిమజ్జన సంబరాల్లో గణేషుని లడ్డు ప్రసాదం స్థానిక దేవా అండ్ టీమ్ 60 వేల నూటపదహార్ల కు లడ్డు ప్రసాదం దక్కించు కోన్నారు. అం త్యంత వైభవంగా యువత కేరింత లతో తప్పిట్ల తాళాలతో,తీన్ మార్ వాయిద్యాలతో నిమజ్జనం వేడుక లు జరిగాయి.పోలిస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,ఎస్ ఐ వేంకట్ రాజెష్ లు ప్రత్యక్ష పర్యవేక్ష ణలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది తో బందోబస్తు ఏర్పాటు చేశారు.

బాషిద్‌లిను ఘనంగా సత్కరించిన ముస్లిం డెవలప్మెంట్ ఆర్గనైజేషన్

విశాలాంధ్ర-కందుకూరు : నీట్‌లో 500. ర్యాంకు సాధించి, ఆంధ్రప్రదేశ్లో ప్రతిష్టాత్మకమైన ఆంధ్ర మెడికల్ కాలేజీ.,వైజాగ్లో ఎంబిబిఎస్., సీటును కైవసం చేసుకున్న షేక్ మస్కాత్య బాషీద్ ను ఆదివారం సాయంత్రం ముస్లిం డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ బాధ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీవక్ఫ్ బోర్డు మెంబర్ షేక్ సందాని బాష మాట్లాడుతూ., బాషిద్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. నీట్లో అత్యుత్తమ ర్యాంకును సాధించి యువతరానికి ఆదర్శంగా నిలిచిన బాషిద్ భవిష్యత్తు, భవ్యంగా ఉండాలని ఎండిఓ. బాధ్యులు ముస్తఫా, ఎం ఏ. నసీర్, షేక్ రసూల్, షేక్ షబ్బీర్, ఎండి. యూసుఫ్, షేక్ అక్బర్ బాషా, షైన్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు రహీం, తదితరులు ఆకాంక్షించారు.

చుండిలో ఘనంగా వినాయక స్వామి నిమజ్జనం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : వలేటివారిపాలెం మండలంలోని చుండి గ్రామంలోని పుల్లాయిగడ్డి వీధిలో కొలువు దీరిన వినాయక స్వామి విగ్రహానికి ఐదు రోజులు పూజలు నిర్వహించి ఐదవ రోజు వినాయక నిమజ్జం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా అన్నదాన కార్యక్రమంను బొమ్మనేని మాధవరావు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని డప్పు వాయిద్యాలతో పురవీధులలో ఊరేగించి నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువత తదితరులుపాల్గొన్నారు.

సమాజంలో వివాహవ్యవస్థను కాపాడుకోవాలి

విశాలాంధ్ర-కావలి : నేటి సమాజంలో వివాహవ్యవస్థ కాపాడుకొనే బాధ్యత కుటుంబాల మీద మాత్రమే ఉంది నేటి వారం చర్చాగోష్టిలో ' కలయిక విజ్ఞానకేంద్ర మిత్రబృందం వెల్లడి కలయిక విజ్ఞానకేంద్రం ఆధ్వర్యంలో మిత్రబృందం చర్చాగోష్టి లో భాగంగా నేటి సమాజంలో వివాహవ్యవస్థ అంశంపై చర్చ జరిగిందిని. శారద అధ్యక్షతన జరిగినచర్చలో తమ అభిప్రాయాలను వెల్లడించారు. భారతీయ సంస్కృతి లో వివాహ వ్యవస్థ అత్యంత పవిత్రమైనదని సమాజాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని పరస్పర విశ్వాసం ప్రేమానురాగాలు సామరస్యం, ఆత్మీయబాధ్యం ఏర్పరచి కుటుంబ బంధాలు బలోపేతం చేయడానికి వివాహ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుందని సభ్యులు పేర్కొన్నారు. ఇంతటి గొప్ప వ్యవస్థ ఆధునిక యుగంలో కూడా కొనసాగుతోందని, అయినా, ఆర్థిక, సామాజిక పరిస్థితులు., మనస్తత్వాల్లో వ్యత్యాసాలు, గొంతెమ్మ కోరికలు, ఇగో ఇజం, వ్యక్తిగత స్వోత్కర్ష, పెద్దల అనవసరపు ప్రమేయం వివాహాలను ప్రభావితం చేస్తూ ., విడాకుల దాకా రావడం విచారకరం అన్నారు. ఉద్యోగస్తులైన దంపతులు సర్దుబాటు గుణం లేక , చెప్పుడు మాటలతో దుష్ప్రభావాలకు గురవుతున్నారని, పరస్పరం అనుమానాలకు లోనవుతున్నారన్నారు. కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు తలెత్తుతూ గోరంతలు కొండంత చేసుకుంటూ వివాహాన్ని ధ్వంసం చేసుకుంటున్నారన్నారు. తమ సంతానం ఈ ప్రభావంతో భవిష్యత్ ను గురించి ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు కన్యాశుల్కం నుండి వరకట్నం వరకూ వివాహ బంధాన్ని నాశనం చేసే శక్తులైనాయన్నారు. ఆడ మగ పిల్లలిద్దరినీ తమకాళ్లపై తాము నిలబడేలా చదివించి, విలువలను పెంచే పెంపకం అందించి , వివాహ విషయంలో పిల్లల స్వంత అభిప్రాయాలను తెలుసుకుని వారికి పెళ్ళి చేయడం సముచితం అన్నారు. మానవసంబంధాలను పట్టుగొమ్మగా ఉండే వివాహ వ్యవస్థను కాపాడుకునే బాధ్యత సమాజికమైందని అ దృష్టితో ప్రతి ఒక్కరూ ఆలోచించి వివాహవ్యవస్థ పరిరక్షణకు కృషి చేయాలని కలయిక విజ్ఞానకేంద్ర మిత్రబృందం పిలుపునిచ్చారు.

కరేడులో బలవంతపు సర్వే అపాలి, బలవంతంగా ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు సేకరణ ఆపాలి :సిపిఐ (ఎంఎల్)న్యూ డెమొక్రసి డిమాండ్

విశాలాంధ్ర-కందుకూరు : కరేడు గ్రామం లోని రామ కృష్ణ పురం, ఉప్పరపాలెం, పొట్టేను గుంట కాలనీ ల లో సచివాలయం పోలీస్ లు, సచివాలయం ఉద్యోగులు ప్రజలనుభయపెట్టి వారి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు బ్యాంక్ అకౌంట్‌లు సేకరణ చేస్తున్నారు, ఈ బల వం తపు సర్వేఆపాలని, ప్రజలను మభ్యపెట్టడం అపాలని, భయ పెట్టడం ఆపాలని సిపిఐ(ఎం ఎల్) న్యూ డెమొక్రసి జిల్లా నాయకులుకె, నాంచార్లు.ఆర్, మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,ప్రజాస్వామ్య దేశంలో ప్రజల అభిప్రాయాలను గౌరవించాలని, ఆలా కాకుండా కూటమి ప్రభుత్వం కరేడు ప్రజలు గ్రామ సభ లో ముక్త కంఠం తో మా భూములు ఇవ్వం అని చెప్పిన తరువాత కూడా అధికారులు భూసే కరణ కు పూనుకోవడం అంటే ప్రజల అభిప్రాయాలను తిరస్కరించడ మేననికామ్రేడ్ కె, నాంచార్లు అగ్రహం వ్యక్తం చేశారు, శనివారం రామకృష్ణ పురం గిరిజనులుసర్వే కు వచ్చి న అధికారుల కు, సబ్ కలెక్టర్‌కు మా ఇళ్ళు, పొలాలుఇండో సోలార్ కంపెనికి ఇవ్వం అనిచెప్పి సరైన సమాధానం చెప్పారు,వారికి విప్లవ అభినందనలు తెలియ చేస్తున్నాం అన్నారు, రామ కృష్ణా పురం గిరిజనులు పోరాటం స్ఫూర్తి తో కరేడు రైతులు, ప్రజలు,మత్స్య కారులుఐక్యంగా పోరాడి కరేడు గ్రామాన్ని, పొలాల ను కాపాడు కోవాలని కామ్రేడ్ కె, నాంచార్లు, కామ్రేడ్ ఆర్, మోహన్ పిలుపు నిచ్చారు.

గణేష్ నిమజ్జనంలో విషాదం

విశాలాంధ్ర-కావలి: కావలి మండలం చెన్నాయి పాలెం సముద్రంలో గణేష్ నిమజ్జనం కోసం వెళ్లిన పులి లక్ష్మి (16) అనే యువతి ప్రమాదవశాత్తు సముద్రంలో మునిగి మరణించింది పులిలక్ష్మిని వెంటనే కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుఅప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు వైకుంఠపురం పిజి సెంటర్ ప్రాంతానికి చెందిన గోవిందరాజు- పోలమ్మ కూతురు గా గుర్తింపు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ మెగా లోక్‌అదాలత్ సేవలను వినియోగించుకోవాలి.లోక్‌అదాలత్ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి

విశాలాంధ్ర-జలదంకి: సెప్టెంబరు 13న జరిగే జాతీయ మెగా లోక్‌అదాలత్ సేవలను వినియోగించుకోవాలని కక్షిదారులకు లోక అదాలత్ సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి తెలిపారు. కోర్టుకు రాని కేసులు పెండింగ్ కేసులు ఖర్చు కాలయాపన లేని, అప్పిల్ లేని అంతిమ తీర్పులను లోక్‌అదాలత్‌లో ఇవ్వటం జరుగుతుందన్నారు. అలాగే కావలి న్యాయ స్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో సెప్టెంబరు 13 న శని వారం కావలిలో జరుగు మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులకు సత్వ ర న్యాయం అందుతుందన్నారు. లోక్ అదాలత్ లో నిరుపేదలకు, ఉచిత న్యాయ సహాయము, న్యాయ సలహాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా జాతీయ లోక్‌అధాలత్‌లో కొండాపురం, జల దంకి, కలిగిరి, కావలి, బోగోలు, మండలాల నుండి కక్షిదారులు సత్వర న్యాయం కొరకు ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ప్రశాంతంగా జీవించాలని కోరారు.

ఉపాధ్యాయుడు కర్రా నాగేంద్ర ఉద్యోగ విరమణ

విశాలాంధ్ర- ఆత్మకూరు: ఆదివారం ఆత్మకూరు పట్టణంలో ఆది ఆంధ్ర పాఠశాల ప్రాంగణంలో కర్రా నాగేంద్ర రావు ఉద్యోగ విరమణ కార్యక్రమానికి పలువురు హాజరై ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం నాగేంద్రబాబు బయోగ్రఫీ పట్టెడ మురళి చదివి వినిపించగా, పలువురు వ్యక్తులు, మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో అనేకమంది విద్యార్థులను చదువు నేర్పించి ఉన్నత స్థానానికి పంపించారని , ఆయన మంచి మనసు తో నిర్మలంగా ఉంటూ ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ చిరునవ్వుతో సమాధానం చెబుతూ ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి రొట్టె వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘాలు అభిమానులు ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు .

మంత్రి నారాయణకృషితోనే విఆర్ హైస్కూల్‌కు పూర్వ వైభవం

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గుండ్ర సతీష్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో విఆర్ హైస్కూల్లో చూస్తే అద్భుతంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జాతీయ భద్రతా సలహా మండలి సభ్యులు గుండ్ర సతీష్ రెడ్డి తెలిపారు..నెల్లూరు నగరంలోని విఆర్ హైస్కూల్ను మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, కలెక్టర్ ఆనంద్ కలిసి ఆయన సందర్శించారు. మంత్రి నారాయణ ఎంతో అద్భుతంగా విఆర్ హైస్కూల్ను రూపురేఖలు మార్చేశారని తెలిపారు. పాఠశాలను చూసి ఇంతలా ఉంటుందని ఊహించలేదన్నారు.. కార్పొరేట్ వసతులతో పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను బోధిస్తున్నట్లు వారు తెలిపారు. ఇక్కడ చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు మంత్రి నారాయణ దత్తత తీసుకోవడం ఎంతో మందికి స్ఫూర్తి దాయకమని తెలిపారు. మంత్రి నారాయణ ఒక విజన్ ఉన్న నాయకుడన్నారు ఆయన స్ఫూర్తితో దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చిన్నారులను దత్తత తీసుకోవాలని తెలిపారు.విఆర్ హైస్కూల్ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.మంత్రి నారాయణ ప్రత్యేక కృషితోనే విఆర్ హైస్కూల్ కు పూర్వ వైభవం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు..ఈకార్యక్రమంలో కార్పొరేషన్ కమిషనర్ నందన్, డీఈఓ బాలాజీరావు ,వీఆర్ హై స్కూల్ హెడ్ మాస్టర్ వెంకట్రావు ,సిబ్బంది ,మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : గణేష్ నిమజ్జనం సందర్భంగా జన్నవాడ వైపు వెళ్ళే మార్గంలో ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటల నుండి గణేష్ నిమర్జనం పూర్తయ్యే వరకు ట్రాఫిక్ మళ్లింపు చేయడం జరుగుతుందని ఎస్పీ కృష్ణ కాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. గణేష్ నిమజ్జనం 5 వ రోజు సందర్భంగా ఎక్కువ సంఖ్యలో విగ్రహాలను ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం వద్ద గల గణేష్ ఘాట్ కు భక్తులు తీసుకువస్తారు గనుక రద్దీ కారణంగా జొన్నవాడ వైపుకువెళ్ళేవాహనదారులు ఆదివారం మధ్యాహ్నం 2.00 గంటల నుండి నిమజ్జన కార్యక్రమాలు పూర్తి అయ్యేంతవరకు, కేవీఆర్ పెట్రోల్ బంక్, పొదలకూరు రోడ్ పాత మున్సిపల్ ఆఫీస్ నుండి జొన్నవాడ వైపునకు వెళ్ళే మార్గంలో గణేష్ విగ్రహంతో ఉన్న వాహనాలు తప్ప, ఇతర ఏ వాహనాలను పూర్తిగా అనుమతించబడదు. జొన్నవాడ వైపు వెళ్ళే వాహనదారులు కోవూరు మీదుగా బుచ్చి వైపు నుండి వెళ్ళ వలెను. అదేవిధంగా బుచ్చి నుండి జొన్నవాడ మీదుగా నెల్లూరు వచ్చే వాహనదారులకు కూడా బుచ్చి ఆర్చ్ వద్ద నిలిపివేయబడును.బుచ్చి నుండి నెల్లూరు వైపు వచ్చే వాహనదారులు కోవూరు మీదుగా వెళ్ళవలెను.కేవలం వినాయక విగ్రహాలు కలిగిన వాహనాలు మాత్రమే నిమజ్జనానికి ఘాట్ వద్దకు అనుమతించ బడును. ప్రత్యామ్నాయ మార్గాలలో వాహనదారులు వెళ్లాలని పోలీసువారి సూచన,ప్రజలు గమనించి పోలీసు వారికి సహకరించగలరని కోరుచున్నాం. వాహనాల రాక పోకలు నిషేదిస్తూ బారికేడ్‌లు ఏర్పాటు చేయడం జరిగింది.

గణేష్ నవరాత్రులలో అన్నదానం

విశాలాంధ్ర-ముత్తుకూరు : గణేష్ నవరాత్రులలో భాగంగా మండల కేంద్రంలోని పాదర్తిపాలెం, కొత్త దళిత వడలలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాల వద్ద ఆదివారం జరిగిన అన్నదాన కార్యక్రమం లో టిడిపి మండల అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజసేవ, ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం మంచిదన్నారు. వినాయక చవితి వచ్చిందంటే ప్రధానంగా యువత విగ్రహాల ఏర్పాటు నుండి నిమజ్జనం చేసే వరకు ప్రత్యేక శ్రద్ధ వహించి చేస్తుంటారు అన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా విగ్రహాల మండపాలకు ఉచితంగా కరెంటు కూడా ఇవ్వడం జరిగింది అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బో లిగర్ల శ్రీనివాసులు, అక్కయ్య గారు ఏడుకొండలు, శంకర్, పాదర్తి పాలెం (సింహాద్రి నగర్), కొత్త దళితవాడ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ వెంకటరమణయ్య సేవలు మిక్కిలి ప్రశంసనీయం :డివైఎస్పీ బాలసుబ్రమణ్యం

విశాలాంధ్ర-కందుకూరు : పోలీస్ శాఖలో నాలుగు దశాబ్దాలకు పైగా ఉద్యోగ నిబద్ధత, సమయపాలన, అంకితభావంతో పనిచేసి నేడు పదవి విరమణ చేస్తున్న వెంకట రమణయ్య దంపతులను కందుకూరు డివైఎస్పీ బాలసుబ్రమణ్యం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ., ఎం.వెంకటరమణయ్య పోలీస్ శాఖలో ఎస్సైగా అత్యున్నత సేవలను అందించారన్నారు. ఉద్యోగ ధర్మాన్ని.. మానవత్వాన్ని సమ్మిళతం చేసి ఆయన పయనించారని డిఎస్పి కొనియాడారు.

విశ్వనాధరావుపేటలో గంజాయి పట్టివేత

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం విశ్వనాథ రావుపేట కూడలిలో శనివారం పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు కావలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పాపా రావు, బిట్రగుంట ఎస్సై నక్కా ప్రభాకర్ తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో నెల్లూరుకు తరలిస్తున్న 6 కేజీల గంజాయి పట్టుబడింది. నెల్లూరు పరిసర ప్రాంతాలకు చెందిన షేక్ సుల్తాన్ భాష, ఒంటేరు సుమన్ కుమార్, షేక్ మస్తాక్, షేక్ లతీఫ్ గంజాయిని తరలి స్తుండగా అరెస్టుచేసి ఎన్ డిపిఎస్ చట్టంక్రింద కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

సీపీఎస్ రద్దు కోరుతూ విజయవాడ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సీపీఎస్ రద్దు కోరుతూ ఏపీసీపిఎస్ఈఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఒకటవ తేదీన చలో విజయవాడకు నెల్లూరు జిల్లా ఫ్యాప్టోమద్దతు.సామాజిక భద్రతలేని సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాం డ్ చేస్తూ, సెప్టెంబర్ ఒకటవ తేదీన ఏపీసీపీఎస్ఈ ఆధ్వర్యంలో జరుగు చలో విజయ వాడ కార్యక్రమానికి నెల్లూరు జిల్లా ఫ్యాప్టో సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని నెల్లూరు జిల్లా ఫ్యాప్టో చైర్మన్ కంచర్ల మధుసూదనరావు, సెక్రటరీ జనరల్ షేక్ జావీద్,లు ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు వండలాదిగా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్రంలోని మూడు లక్షలకు పైగా ఉపా ధ్యా య, ఉద్యోగులు సిపిఎస్ వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని, సామాజిక భద్రత లేక ఉద్యోగానంతరం అతి తక్కువ పెన్షన్తో బాధపడుతూ మానసిక క్షోభ అనుభవిస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం వారి బాధలను అర్థం చేసుకొని సీపీఎస్ రద్దు చేయాలని కోరారు.

షటిల్ బ్యాట్మెంట్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే దగుమాటి కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం 16వ వార్డు చంద్రబాబు కాలనీ లో వర్ష ఉడ్ బాడ్మింటన్ కోర్టును కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. క్రీడాకారులతో సరదాగా కాసేపు షటిల్ బాడ్మింటన్ ఆడారు.. సౌకర్యవంతంగా కోర్టును ఏర్పాటు చేసిన యాజమాన్యం ను ఎమ్మెల్యే అభినందించారు..

వలిమా రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు పట్టణంలోని ఎస్ వి ఎస్ కళ్యాణ మండపంలో శనివారం రాత్రి షేక్ సుభాని బాషా వలిమా రిసెప్షన్ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తల్లపనేని రవీంద్ర, ముప్పరాజు కృష్ణారావు, షేక్ షరీఫ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

హరిజనవాడలో ఏర్పాటు చెసిన గణేషుని నిమజ్జన సంబరాల్లో సిఐ సత్యనారాయణ

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోనే రాపూరులోని స్టేట్ బ్యాంక్ పక్కన పాత హరిజన వాడలో గత 15 సం ల నుండి జరు పుతున్న గణెష్ ఉత్సవాలు జరుపు తున్న తాత్కాలిక గణేషుడి ఉత్స వాలలో 5 వ రోజు ఆదివారం నిమ జ్జనం సంబరాల్లో రాపూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ పాల్గోని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి పెద్ద బొమ్మ చిన్న బొమ్మ అని తేడా లేదు అని, భక్తి ముఖ్యమని ప్రతి సంవత్సరం ఇలాగే ఆనందంగా జరుపుకోవాలని సూచించారు.

చల్లా యానాదులకు కొత్తరేషన్ స్మార్ట్ కార్డు పంపిణిలో కొండాపురం కస్తూరి

విశాలాంధ్ర -రాపూరు : రాపూరు మేజర్ పంచాయతీలోని రాపూరు సాయిబాబా మందిర సమీపంలోని చల్లాయానాదులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో భాగంగా ఆదివారం కొత్త రేషన్ స్మార్ట్ కార్డు లు రాపూరు మండల జన సేన వీర మహిళా అధ్యక్షురాలు.రాపూరు మండలవ్యవసాయ మార్కెటింగ్ కమిటి డైరెక్టర్ కొండాపురం కస్తూరి సచివాలయం 1 డిజిటల్ అసిస్టెంట్ శిరీషా తో కలిసి రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణి చేసారు.